నమస్తే తెలంగాణ
CLASSIFIED

కావలెను

jobs
Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

CHANGE OF NAME

★I, MAMIDI HARSHITHA R/o. H.No. 5-59/1, Street Pochammawada, Medipalli Village & Mandal, Jagityal Dist, TS have Changed My Minor Daughter Name' From MAMIDI MANUSRI to MAMIDI DEEPTHI SRI D/o.MAMIDI RAJU
NT-318349

★I, AMBARI NAGAIAH S/o. AMBARI GANGARAJAM R/o. 5-4, Allipur Raikal Mandal Jagityal TS Changed My Name As AMBARI NAGANNA S/o. AMBARI GANGARAJAM
NT-318349

★I, GODIKE NARESH S/o. GODIKE HUSSEN R/o. H.No.2-4-130, Street Subash Road, Korutla Town & Mandal Jagityal Dist TS Changed My Name As GODIKE VIJAY S/o. GODIKE HUSSEN
NT-318349

★I, KOTTOORI SREENIVAS, S/o. RAMULU, R/o. 2-10-379, Jyothi nagar, Karimnagar, TS, Have changed my name as KOTHURI SRINIVAS, S/o. RAMULU
NT-318349

★I, GARNIMETTA ANUPAMA, R/o. H.No. 3-6-190/1, Adarsha Nagar, Near Govt High School Karimnagar TS. have Changed My Name As MULAKALEDU GIRIYAPPA ANUPAMA
NT-318349

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# మాటిచ్చి.. సిరుల సిరిసిల్లగా మార్చి..
# ప్రజా ఆశీర్వాదం కోసం..

## నేడు కార్మిక క్షేత్రానికి ప్రగతి ప్రదాత కేసీఆర్

కరీంనగర్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/రాజన్న సిరిసిల్ల, (నమస్తే తెలంగాణ) : సమైక్య రాష్ట్రంలో ఆకలి చావులు, ఆత్మహత్యలకు కేరాఫ్‌గా ఉన్న సిరిసిల్లను సిరుల సిల్లాగా మార్చుతామంటూ తొమ్మిదేళ్ల కింద ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన మాటలు నేడు కళ్ల ముందు సాక్షాత్కరిస్తున్నాయి. ఈ గడ్డపై నుంచి ఇచ్చిన ప్రతి హామీని వందశాతం అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కితే, అంతకుమించి అభివృద్ధిని పరుగులు పెట్టించి అగ్రభాగంలో నియోజకవర్గాన్ని నిలబెట్టిన ఘనత కేటీఆర్‌కు దక్కింది. 2014లోనే ముఖ్యమంత్రి చెప్పిన మాటలను ఒక్కసారి లోతుగా పరిశీలిస్తే.. సిరిసిల్ల నియోజకవర్గంపై ఆయనకు ఉన్న ప్రేమతోపాటు దూరదృష్టి ఎంత ఉన్నదో అర్థం అవుతుంది. సమైక్య రాష్ట్రంలో నేతన్నల ఆత్మహత్యలను కండ్లారా చూసి చలించిన కేసీఆర్, సీఎం కాకముందే అంటే 2014 ఎన్నికల సమయంలోనే వారిలో మనోనిబ్బరం నూరిపోశారు. 'నేతన్నల్లారా.. మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దు.. బంగారు తెలంగాణ చూసేందుకు బతికి ఉండాలి' అని ఆనాడే కేసీఆర్ పిలుపు నిచ్చారు. మాట ఇచ్చినట్టుగానే నేతన్నలకు అన్ని రకాలుగా అండగా నిలిచారు. లక్ష వరకు రుణమాఫీ చేశారు. నేతన్న బీమాతో.. ఈ వృత్తినే నమ్ముకున్న కుటుంబాలకు ధీమానిచ్చారు. నాటి పాలనలో కుదేలైన సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు జీవం పోసి, ఉపాధికి భరోసాకల్పించారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లు, రంజాన్, క్రిస్మస్ వస్త్ర ఉత్పత్తుల ఆర్డర్లతో చేతినిండా పనికల్పిస్తున్నారు. సిరిసిల్ల బ్రాండును వివిధ దేశాల్లో విక్రయించే స్థాయికి చేర్చారు. అంతేకాదు, ఈ ప్రాంతంలోని బీడీ కార్మికులకు ఇచ్చిన భృతి హామీని వందకు వంద శాతం అమలు చేశారు. మరో విశేషం ఏమిటంటే.. రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించి తీరుతానంటూ ఆనాడే చెప్పడాన్ని చూస్తే.. సీఎం కాక ముందే ఈ ప్రాంతంపై ఎంత పట్టున్నదో తెలుస్తున్నది. కాళేశ్వరం జలాలను ఎలా తరలించి మెట్ట ప్రాంతాలను అభిషేకించవచ్చో ఆనాడే విప్పి చెప్పిన ఆయన, ఆచరణలో చేసి చూపించారు. కరువుతో తండ్లాడిన సిరిసిల్లను కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలం చేశారు. నాడు సమైక్య పాలనలో మధ్యలో వదిలేసిన శ్రీరాజరాజేశ్వర జలాశయాన్ని పూర్తి చేయించారు. దాదాపు నాలుగు దశాబ్దాలపాటు ఎండిపోయిన ఎగువమానేరు జలాశయాన్ని ఎండకాలంలోనూ నిండుకుండలా మార్చారు. ఇటు మానేరు, అటు మూలవాగుపై చెక్‌డ్యాంలు నిర్మిస్తూ, సజీవనదులుగా మార్చుతున్నారు. ఇప్పుడు నెర్రలుబారిన నేలల్లో కాళేశ్వరం జలాలు సవ్వడి చేస్తున్నాయి. భూగర్భ జలాలు ఏకంగా ఆరు మీటర్లపైకి చేరాయి. మరోవైపు భూములన్నీ పచ్చని పంటలతో కళకళలాడుతున్నాయి. అలాగే సిరిసిల్లను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తామని చెప్పినట్టుగానే కొత్త జిల్లా ఏర్పాటు చేశారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. మంత్రి కేటీఆర్ కృషి మేరకు అడిగినన్ని నిధుల ఇస్తూ ప్రగతిని పరుగులు పెట్టించారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఆదర్శంగా నిలిపారు. వ్యవసాయ, ఇంజినీరింగ్, వైద్య, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయించి ఎడ్యుకేషన్ హబ్‌లా మార్చారు.

### నేడు సిరిసిల్లలో ప్రజా ఆశీర్వాద సభ

ఉద్యమాల గడ్డ హుస్నాబాద్ వేదికగా ఆదివారం ఎన్నికల శంఖారావం పూరించిన బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్, సోమవారం జనగామ, భువనగిరిలో ప్రజాశీ ఆశీర్వాద సభలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మొదటి బైపాస్ రోడ్డులో ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించనుండగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అరకిలోమీటర్ దూరంలో ఉన్నా 25ఎకరాల విశాలమైన స్థలంలో సభా స్థలి సిద్ధం చేశారు. జిల్లా నలుమూలల నుంచి లక్ష మందిని తరలించనుండగా అందుకనుగుణంగా ప్రాంగణంలో ఏర్పాట్లు చేశారు. సభ ముందు భాగంలో మహిళలకు, దివ్యాంగులకు ప్రత్యేక స్థలం కేటాయించారు. సభాస్థలి వద్ద భారీ కేడ్లు, లైట్లు సిద్ధం చేశారు. ఎండ తగలకుండా షామియానాలు వేశారు. తాగునీటి సౌకర్యం కల్పించారు.


సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ

### కార్మిక క్షేత్రం గులాబీమయం

ప్రజా ఆశీర్వాద సభ నేపథ్యంలో సిరిసిల్ల గులాబీమయంగా మారింది. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కటౌట్లతో సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. జిల్లా కేంద్రానికి వచ్చే శివారులు, ముఖ్య కూడళ్లలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు పెట్టారు. దారుల వెంట గులాబీ జెండాలు కట్టారు. మరోవైపు అధినేత కేసీఆర్ ఘనస్వాగతం పలికేందుకు మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ముఖ్య నాయకులంతా ఏర్పాట్లు చేశారు. ఆశీర్వాద సభకు గత వారం నుంచే అన్ని మండలాల్లో కార్యకర్తలు, సర్పంచులు, ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులంతా సన్నాహక సమావేశాలు పెట్టి జనసమీకరణకు ప్రణాళికలు రూపొందించుకున్నారు. పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఆధ్వర్యంలో 39 వార్డులకు చెందిన కౌన్సిలర్లు ఇంటింటికీ తిరిగి ఆహ్వానిస్తున్నారు.

### పార్కింగ్ స్థలాలు

సీఎం రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ముమ్మర తనిఖీలు చేస్తుండగా, పార్కింగ్ స్థలాల వద్ద వాహనాలను క్రమపద్ధతిలో నిలిపేలా ప్రత్యేక వలంటీర్లను నియమించారు. ఇప్పటికే సభకు వచ్చే వాహనాలను పార్కింగ్ చేసేందుకు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేశారు. ఎస్పీ అఖిల్‌మహాజన్, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల నుంచి వచ్చే వాహనాలను రెండో బైపాస్ రోడ్డులోని మెడికల్ కాలేజీ ఎదుట ఐదెకరాల స్థలాన్ని కేటాయించారు. సిరిసిల్లలోని అన్నివార్డుల నుంచి వచ్చే ప్రజల కోసం మొదటి బైపాస్ రోడ్డులోని నర్సింగ్ కళాశాల వద్ద ఐదెకరాల స్థలం, జిల్లెల్ల, తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల నుంచి వచ్చే వారికి మానేరు బ్రిడ్జి, అపార్ట్‌మెంట్ పక్కన ఉన్న ఖాళీ స్థలం, ఇతర వాహనాల కోసం రంగినేని ట్రస్టు వద్ద 40 ఎకరాల్లో ఏర్పాట్లు చేశారు.

### బంగారు తెలంగాణ చూసేందుకు బతికి ఉండాలె

సిరిసిల్ల ఒకనాడు సిరులకు నిలయంగా ఉండేది. కానీ, సీమాంధ్రుల పాలనలో అది ఆత్మహత్యలు, ఆకలి చావులకు కేరాఫ్‌గా మారింది. అరవై ఏండ్ల పాలనలో ఏమి జరిగిందో నాకు తెలుసు. నేను కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు సిరిసిల్లలో ఒకే రోజు ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం చూసి చలించిపోయిన. అదే సమయంలో పార్టీ నిధి నుంచి ₹50 లక్షలు ఇచ్చి కొంత మేరకు ఆదుకున్న. దీనికి శాశ్వత పరిష్కారం కల్పించే అవకాశం ఇప్పుడు మనకు వచ్చింది. ఒక్క మాట గట్టిగా చెబుతున్న. చేనేత కార్మికుల్లారా.. బిడ్డల్లారా మీరెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు. బంగారు తెలంగాణ చూసేందుకు బతికి ఉండాలని వేడుకుంటున్న. మీకు సంబంధించిన ప్రభుత్వ అప్పులను బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ప్రభుత్వమే చెల్లించేలా చర్యలు తీసుకుంటం. ఈ విషయంలో ఎవరూ బాధ పడొద్దు.

- 2014 ఏప్రిల్ 26న సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్

### ప్రజలు ఆలోచించాలి

సిరిసిల్ల అంటేనే ఉద్యమాలకు నిలయం. నాటి నుంచి నేటి వరకు ఈ గడ్డకు పోరాటం తెలుసు. ఇక్కడి ప్రజలు చాలా చైతన్యవంతులు. 2001లో నేను పార్టీ పెట్టినప్పటి నుంచి సిరిసిల్ల ప్రాంతం టీఆర్ఎస్‌కు అండగా ఉంది. అన్ని ఎన్నికల్లో మద్దతుగా నిలబడ్డరు. 2001లో జరిగిన జడ్పీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని చైర్మన్ పదవిని బీఆర్ఎస్ దక్కించుకుంది. తెలంగాణ సాధనలో భాగంగా 2006, 2008లో జరిగిన కరీంనగర్ లోక్‌సభ ఉపఎన్నికల్లో కూడా సిరిసిల్ల ప్రాంతం మెజార్టీని ఇచ్చింది. ఇయ్యాళ జిల్లాగా ఏర్పడి అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతున్నది. నిజంగా కేసీఆర్ లేకపోతే రాజన్నసిరిసిల్ల జిల్లా ఏర్పడేదా..? అని ప్రజలు ఆలోచించాలి.

- 2018 నవంబర్ 20న జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

### సిరిసిల్ల పరిశ్రమ ఎదగాలె

ఉద్యమ సమయంలో కోరుట్ల నుంచి హైదరాబాద్‌కు రాత్రిపూట సిరిసిల్ల మీదుగా బయలు దేరిన. అప్పుడు ఇక్కడి గోడలపై ఆత్మహత్యలు, చావులు సమస్యకు పరిష్కారం కాదని రాసిన అక్షరాలను చూసి ఏడ్చిన. స్వతంత్ర్య భారతదేశంలో ఇంకా ఈ ఆకలిచావులు ఎందుకని బాధపడ్డ. గత పాలకుల పాలనలో ధ్వంసమైన కులవృత్తులకు సిరిసిల్లనే ఉదాహరణ. నేతవృత్తి చతికిల పడ్డది. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో నేత కార్మికుల బతుకులు బాగుచేయాలని తపన పడ్డ. ఇప్పుడు సిరిసిల్లను చూస్తుంటే సంతోషంగా ఉన్నది. ఆత్మహత్యలు ఆగినయి. కానీ, కార్మికుల సమస్యలు ఇంకా పూర్తిస్థాయిలో పరిష్కారం కాలె. కార్మికుడు ఆసామిగా ఎదగాలె. అపారల్ పార్క్ ద్వారా మహిళలు శిక్షణ తీసుకుని స్వయం ఉపాధి పొందాలి. ఒక్కో కార్మికుడికి నెలకు ₹30 వేల కూలీ రావాలె. ఇంటిల్లిపాది సంతోసంగా ఉండాలన్నదే నా లక్ష్యం. రామారావు ఆధ్వర్యంలో ఆ దిశగా పని జరుగుతున్నది. రామారావు చాలా ఉత్సాహంతో పనిజేస్తుండు. అమెరికా మార్కెట్‌లో సిరిసిల్ల బ్రాండ్ ఉండేలా పరిశ్రమ ఎదగాలె.

- 2018 నవంబర్ 20న జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

# మానవీయకోణంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

■కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అట్టర్ ఫ్లాప్
■ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర, అక్టోబర్ 16 : సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో మానవీయ కోణంలో ఉందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. బూరుగుపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనను సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేను చేశారన్నారు. మొదటిసారి ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో కార్యకర్తలందరూ ఒక్కతాటిపై ఉండి పనిచేసినట్లే ఈసారి కూడా పనిచేసి బీఆర్ఎస్ విజయానికి సహకరించాలని కోరారు. చొప్పదండి నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు లేవని, ఉన్నది కేసీఆర్ గ్రూప్ ఒక్కటేనని స్పష్టం చేశారు. మోతె కాలువ, ఓటీల నిర్మాణానికి రూ.250 కోట్లు మంజూరు చేయించినట్లు గుర్తుచేశారు. నారాయణపూర్ ప్రాజెక్టులో భాగంగా మంగపేట నిర్వాసితులకు పరిహారం ఇప్పించామని, నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నారాయణపూర్ కుడికాలువ పనులు 90 శాతం పూర్తయినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 52 గ్రామ పంచాయతీ భవనాలు, 54 పల్లె దవాఖానల భవనాలకు నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ఒద్యారం నుంచి కొదురుపాక, కొదురుపాక నుంచి గంగాధర వరకు రూ.32 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం, గంగాధర మండల కేంద్రానికి వెళ్లే దారిలో డబుల్ రోడ్డు వేయించినట్లు తెలిపారు. చొప్పదండిలో 30 పడకల దవాఖాన మంజూరు చేయించినట్లు వెల్లడించారు. రూ. 120 కోట్లతో పట్టణాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అట్టర్ ఫ్లాప్ అన్నారు. తెలంగాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడంలో లేదో చెప్పి ఆ పార్టీ నాయకులు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, గంగాధర, జడ్పీటీసీ మార్కొండ లక్ష్మీకృష్ణారెడ్డి, కొడిమ్యాల విండో చైర్మన్లు బాలాగౌడ్, మెన్నేని రాజనర్సింగారావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గంగాధర్, కృష్ణారావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, గంట్ల జితేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# చల్మెడకు మద్దతుగా ఇంటింటా ప్రచారం

చందుర్తి, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని, అభివృద్ధిని చూసి ఓటేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యా కల ఎల్లయ్య కోరారు. సోమవారం మండలంలోని సనుగులలో బీఆర్ఎస్ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను రూపొందించారని వివరించారు. వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భుక్యా గబ్బర్‌సింగ్, ఎంపీటీసీలు పెగ్గెర్ల రమేశ్, దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, సర్పంచులు లింగంపెల్లి కరుణాకర్, భూక్యా పూల్‌సింగ్, దమ్మ ఆనందం, ఐల్నేని కమలాకర్ రావు, రాపెల్లి గంగాధర్, కోఆప్షన్ మెంబర్ బత్తుల కమలాకర్, గొట్టె శంకరయ్య, గ్రామాధ్యక్షులు లింగంపల్లి రాజం, ఆకుల ఎల్లయ్య, గొల్లపల్లి పరశురాములు, సీనియర్ నేతలు బైరగోని రమేశ్, బొంత అశోక్‌రావు, హైమద్, మెరాజ్, యాస అంజయ్య, ఎగోలం గంగయ్య ఉన్నారు.